క్లుప్తంగా

దయానంద్ గైక్వాడ్ మృతి తీరని లోటు

ఇంద్రవెల్లి: మండలంలోని బుర్సన్‌పటర్ గ్రామానికి చెందిన, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గైక్వాడ్ దయానంద్ మృతి తీరని లోటని జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా.. విషయం తెలుసుకున్న తెలుసుకున్న జెడ్పీచైర్మన్ ఆయన అంత్యక్రియలో పాల్గొన్నారు. ఆయన వెంట దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గ శేఖర్, మర్సుకోల తిరుపతి, అనిల్ రాథోడ్, రాంచందర్, మస్కే రాజువర్ధన్, కాంబ్లే దయానంద్ ఉన్నారు.

గ్రామకమిటీ ఎన్నిక

నార్నూర్: మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇరాలి గోపి, కార్యదర్శిగా రాజేష్ జాదవ్, మోతే చంద్రశేఖర్, గౌరవ సలహాదారులుగా బొమ్మన బాబూలాల్, కలవరి రాజేశ్వర్, కార్యవర్గ సభ్యులుగా సుమిత్, లక్ష్మణ్, ఆకాష్, మహేశ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ జిల్లెపల్లి నవీన్ కుమార్ తెలిపారు.

మాల సంఘం..

బోథ్: మండలంలోని సొనాల గ్రామ మాల సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా బోరుగెపు రాజారాం, ఉపాధ్యక్షుడిగా దాసరి నాగరాజు, సభ్యులుగా సుదర్శన్, పురుషోత్తం, గణేశ్, మహేశ్, సంజయ్, రమేశ్, చందర్‌లు ఎన్నికయ్యారు.

'అధికారంలోకి వస్తే ఉచిత బస్ సదుపాయం'

ఆదిలాబాద్‌రూరల్: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తామని జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, ఏఐసీసీ సభ్యురాలు గండ్రత్ సుజాత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంజీవ్ రెడ్డి అన్నారు. గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని కచికంటి గ్రామంలో పర్యటించారు. కాంగ్రెస్ అమలు చేసే పథకాలపై ఇంటింటికీ తిరుగుతూ వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంజయ్ దుబే, పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేష్ పాల్గొన్నారు.

ప్రజల్లోకి మన్‌కీ బాత్ తీసుకెళ్తాం



కాంగ్రెస్ పథకాలను వివరిస్తున్న నాయకులు

ఆదిలాబాద్: ప్రధానమంత్రి మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ పట్టణ అధ్యక్షుడు లాలా మున్నా నివాసంలో ఆదివారం నాయకులతో కలిసి మన్ కీబాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. నాయకులు మధు జైస్వాల్, అంకత్ రమేశ్, రత్నాకర్‌రెడ్డి, ఆదినాథ్, జోగు రవి, లోక ప్రవీణ్ రెడ్డి, దినేష్ మటోలియా, చిలుకూరి జ్యోతిరెడ్డి, జైపాల్ పాల్గొన్నారు.

బోథ్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 102వ మన్‌కి బాత్‌ను బోథ్ మండల బీజేపీ నాయకులు ఆదివారం వీక్షించారు. బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బారె భోజన్న మాట్లాడుతూ.. మన్‌కీ బాత్ ద్వారా మోదీ ప్రజలను జాగృతం చేస్తున్నారని తెలిపారు. దేశం ఎదుర్కొంటున్న క్షయ వ్యాధిని నిర్మూలించడంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ప్రధాని కోరినట్లు పేర్కొన్నారు. రవి, ఓస సాయి, రాజన్న, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

తాంసి: ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యమని జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి అన్నారు. భీంపూర్ మండలంలోని ధనోరా గ్రామంలో ఆదివారం మహాసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు మండలాల వారీగా ధర్నాలు చేస్తామన్నారు. గుంజాల గ్రామంలో గతంలో ఇచ్చిన భూములకు పట్టాలు లేక పథకాలు అందడం లేదన్నారు. భీంపూర్ మండల కార్యదర్శి పెద్ది సత్యనారాయణ, సీనియర్ నాయకులు బుర్రి సట్వాజీ, మేకల రవి, స్వామి, దత్తు, భూమయ్య, రాంబాయి, సుమలత, సుజాత పాల్గొన్నారు.

'అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం'

ఆదిలాబాద్: బీజేపీ గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్రాల నగేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం మాట్లాడారు. ఇటీవల కాంగ్రెస్ నాయకుడు కంది శ్రీనివాస్‌రెడ్డి బీజేపీ మతతత్వ పార్టీ అని విమర్శించడం సరికాదన్నారు. రత్నాకర్ రెడ్డి, దినేష్ మటోలియా, జోగు రవి, చిలుకూరి జ్యోతిరెడ్డి, లోక ప్రవీణ్‌రెడ్డి, ఆకుల ప్రవీణ్ దయాకర్, సుభాష్, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్లు నిర్మించేదెప్పుడో?

- సిర్సన్న, సైద్‌పూర్‌లో సబ్‌స్టేషన్లు మంజూరు
- ఇంకా ప్రారంభం కాని పనులు



సిర్సన్న సబ్‌స్టేషన్ నిర్మాణానికి సమకూర్చిన ఇసుక, బండరాళ్లు

బేల: మండలంలోని సిర్సన్న, సైద్‌పూర్ శివారుల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. ఒక్కొక్క సబ్‌స్టేషన్ నిర్మాణానికి నాలుగున్నర ఏళ్ల క్రితం రాష్ట్ర ప్రభుత్వం రూ.1.54 కోట్లు మంజూరు చేసింది. కానీ పనులు ప్రారంభం కాలేదు. సబ్‌స్టేషన్ పూర్తయితే విద్యుత్ సరఫరాలో అంతరాయం, లోవోల్టేజీ సమస్యలకు చెక్ పడనుంది. దీంతో మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ల సంఖ్య ఐదుకు పెరగనుంది. అయితే పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. గతంలో 54 గ్రామాలకు మండల కేంద్రంలో ఒకే సబ్‌స్టేషన్ ఉండగా.. ఎనిమిదేళ్ల క్రితం మండలంలోని చప్రాల రెండో సబ్‌స్టేషన్ ఏర్పాటైంది. మండలంలోని సాంగిడి రెవెన్యూ గ్రామ శివారులో నూతన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు పూర్తయ్యాయి. సాంకేతిక బృందం పరిశీలనతో విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. సాంగిడి, బెదోడ, కాంఫూర్‌పూర్, మణియార్‌పూర్, గూడ, అవాల్‌పూర్ గ్రామాలకు విద్యుత్ అంతరాయ సమస్య దూరమైంది. సిర్సన్న, సైద్‌పూర్ సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు పూర్తయితే లోవోల్టేజీ సమస్యలు తీరనున్నాయి.

ప్రారంభం కాని పనులు..

సబ్‌స్టేషన్‌ల నిర్మాణ పనుల ప్రారంభానికి సాంకేతిక సమస్య, నిధుల జాప్యంతో టెండరింగ్ ప్రక్రియ ఆలస్యమైంది. తాజాగా 6 నెలల క్రితం టెండరింగ్ ప్రక్రియ పూర్తయిందని విద్యుత్‌శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఇటీవల పది రోజుల నుంచి సబ్‌స్టేషన్ నిర్మాణ పనుల కోసం ఇసుక, బండరాళ్లు, సామగ్రిని సదరు కాంట్రాక్టర్‌లు సమకూర్చుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి



మా గ్రామ సమీపాన సిర్సన్న రెవెన్యూ గ్రామ పరిధిలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరైందని, నాలుగైదేళ్ల నుంచి చెబుతున్నారు. కానీ నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాలేదు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించాలి.

–సిడాం నందకుమార్, వడగూడ

సమస్యలు తీరుతాయి



సైద్‌పూర్‌లో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు ఇంకా చేపట్టలేదు. ఎప్పుడు చేపడుతారో తెలియనీ పరిస్థితి. ఈవిషయమై ఎవరూ పట్టించుకోవడం లేదు. నూతన సబ్‌స్టేషన్ చేపడితే లోవోల్టేజీ, విద్యుత్ అంతరాయం, విద్యుత్ సమస్యలు తీరుతాయి.

– చౌహాన్ ప్రవీణ్, తోయగూడ

ఘనంగా మంచినీళ్ల పండుగ

నేరడిగొండ: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేరడిగొండ మండలంలో మంచినీటి దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జెడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్, సర్పంచ్ పెంట వెంకటరమణ, ఎంపీడీవో అబ్దుల్ సమద్, ఎంపీవో శోభనలు మంచినీటి ట్యాంకు వద్ద నుంచి ర్యాలీ నిర్వహించారు. నీటిని పొదుపుగా నియోగించుకోవాలన్నారు. వడూర్, కుమారి, తేజాపూర్, బుగ్గారం, వాంకిడి, కొర్టికల్, తర్నం, కుప్టి గ్రామాల్లో భగీరథ నీటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచులు గాదె సమత, ఓర్స రాజు యాదవ్, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు కలాలి వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శులు రాఘవ, నర్సారెడ్డి, పవన్, ఎంపీటీసీ పండరి పాల్గొన్నారు.

సిరికొండ: మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో భగీరథ ట్యాంక్ వద్ద ఆదివారం మంచినీళ్ల పండుగను నిర్వహించారు. గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి, మిషన్ భగీరథ నీటి గురించి అవగాహన కల్పించారు. అవగాహణ కల్పించిన సంఘం సభ్యురాలుకు, నీటి సరఫరా చేస్తున్న కార్మికుడిని సన్మానించారు. కార్యక్రమంలో భగీరథ అధికారులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

తలమడుగు: మండలంలోని పల్సి(బి) గ్రామంలో ఆదివారం మంచినీళ్ల పండుగను నిర్వహించారు. ఎంపీపీ కల్యాణం లక్ష్మి రాజేశ్వర్, జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకంతో నీటి సమస్యలు తీరాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాకాంత్, ఎంపీపీ లక్ష్మి రాజేశ్వర్, ఏఈ గ్రిడ్ మహేశ్, సర్పంచ్ సరోజ బాపురావు పాల్గొన్నారు.



తలమడుగు: పాల్గొన్న జెడ్పీటీసీ, ఎంపీపీ



బోథ్: వృద్ధురాలిని సన్మానిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్



నేరడిగొండ: ర్యాలీలో పాల్గొన్న జెడ్పీటీసీ, ఎంపీపీ

ఉట్నూర్‌రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో మంచినీళ్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీపీ జైవంత్‌రావు గ్రామాల్లో తిరుగుతూ నీటి సమస్యను పరిష్కరించారు. అనంతరం ఎంపీపీని సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో తిరుమల, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాంసి: మండలంలోని బండల్‌నాగాపూర్‌లో నిర్వహించిన మంచినీళ్ల పండవుగలో జెడ్పీటీసీ రాజు పాల్గొన్నారు. గ్రామంలోని వాటర్‌ట్యాంక్ వద్ద పూజలు చేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ మంజుల, సర్పంచ్ వెంకన్న, ఎంపీవో సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని సొనాల ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచ్ సదానందం మంచినీళ్ల దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురిని సత్కరించారు. పంచాయతీ సిబ్బంది, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. భగీరథ వాటర్ గ్రిడ్ ఏఈ సునీల్, భగీరథ ఏఈ కల్యాణ్ చక్రవర్తి, ఉప సర్పంచ్ గంగామణి, పంచాయతీ కార్యదర్శి స్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం



మర్కగూడలో మాట్లాడుతున్న వినోద్‌నాయక్

ఇంద్రవెల్లి: కాంగ్రెతోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్‌నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని మర్కగూడలో యువకులు, మహిళలు కాంగ్రెస్ చేరగా.. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆదివాసీ యువతకు ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందన్నారు. 2019 ఎన్నికల్లో ఆదివాసీ బిడ్డలకు న్యాయం చేస్తాడు అని సోయం బాపురావును గెలిపించినా.. గిరిజన గ్రామాలకు సరైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపా రు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజన గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే రేఖానాయక్ విఫమైందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యాకుబ్‌బేగ్ మీర్జా, మండల అధ్యక్షుడు సోమోరే నాగోరావ్, దిలిప్ గాయిక్‌వాడ్, భావ్‌రాజ్, విజయ్, ఆత్రం రూప, మడావి శైలజ, సంగీత, జంగుబాయి, విజయ్‌కుమార్, దేవ్‌రావ్, ముకుంద్‌రావ్, మారుతి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పరామర్శ

ఇంద్రవెల్లి: మండలంలోని బుర్సన్‌పటర్ గ్రామానికి చెందిన, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు గైక్వాడ్ దయానంద్ అనారోగ్యంతో శనివారం మృతి చెందగా.. ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న బాధిత కుటుంబాన్ని పరామర్శించి శ్రద్ధంజలి ఘటించారు.

తలమడుగు: మండలంలో కుచులపూర్ గ్రామానికి చెందిన కడదారపు గణేష్ చెల్లెలు లావణ్య అనారోగ్యంతో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న గిరిజన మోర్చా రాష్ట్రఅధికార ప్రతినిధి సాకటి దశరథ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అలాగే సందర్ల నవీన్‌ను, సుంకరి శ్రీనివాస్ కుంటుంబాన్ని పరామర్శించారు.

తలమడుగు: మండలంలోని పల్లి(బి) గ్రామానికి చెందిన నల్ల సుభాష్‌రెడ్డి మాతృమూర్తి లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆదివారం కుటుంబసభ్యులను పరామర్శించారు.

ర్యాలీని జయప్రదం చేయండి

నేరడిగొండ: అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని ఎఫ్ఆర్‌వో గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు నేరడిగొండ బస్టాండ్ నుంచి బోథ్ ఎక్స్‌రోడ్ వరకు ర్యాలీ కొనసాగుతుందని పేర్కొన్నారు.

అన్నదానం

కైలాస్‌నగర్: పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజల ఆకలిని తీర్చాలనే ఉద్దేశంతో సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతీ ఆదివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 117వ రోజుకు చేరింది. ఆదివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో పేదలకు అన్నదానం చేశారు. ట్రస్ట్ చైర్మన్, న్యాయవాది సుధీర్ కుమార్ సంగెం, టి.రాజయ్య, మహేందర్ రెడ్డి, సలీమ్, శుభాష్, శేఖర్, గణేశ్ పాల్గొన్నారు.

బీజేపీ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్‌గా శ్రీనివాస్

ఆదిలాబాద్: బీజేపీ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్‌గా ఆదిలాబాద్ రూరల్ మండలం అనుకుంట గ్రామానికి చెందిన ముక్కెర శ్రీనివాస్ యాదవ్ నియామకమయ్యారు. ఆదివారం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నాకర్ రెడ్డి, ఎన్రాల నగేశ్, చిలుకూరి జ్యోతిరెడ్డి, సాయితేజ, దినేష్ మటోలియా, సుభాష్, ముకుంద్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

బోథ్: మండలంలోని సూర్యనగర్ గ్రామంలో పోచమ్మ ఆలయ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ఆదివారం రూ. 10 వేల విరాళం అందజేశారు. అశోక్‌రెడ్డి, చాబంతుల కృష్ణ, తూము సూర్యం, రవికాంత్, గోవర్ధన్, మానాల శేఖర్, రాకేష్ రెడ్డి, సాయి, ప్రశాంత్, సచిన్ పాల్గొన్నారు.

'అధికారులపై చర్య తీసుకోవాలి'

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలల్లో గుడ్లు, చికెన్ వస్తువుల సరఫరాకు ఇటీవల టెండర్లు నిర్వహించడం జరిగిందని ఆదివాసీ యువశక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆడ హన్మంత్‌రావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఐటీడీఏలో అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై తమకు నచ్చిన వారికి టెండర్లు ఇవ్వడం సరికాదన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సమాచారం

నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

బేల: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సోమవారం ఉదయం 10 గంటలకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సమావేశం నిర్వహించనున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ మహేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బేల, జైనథ్ మండలాల విద్యుత్ వినియోగదారులు హాజరై, సమస్యలను తెలియజేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

నేరడిగొండ: మండలంలో సోమవారం ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పర్యటించనున్నట్లు ఎంపీపీ రాథోడ్ సజన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ హరిత ఉత్సవాల్లో భాగంగా నేరడిగొండ నుంచి బోథ్ ఎక్స్‌రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నేడు, రేపు శత రుద్రాభిషేక సహిత నవచండీ హవనం

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని తిర్పెల్లి రామాలయంలో సోమ, మంగళవారాల్లో శత రుద్రాభిషేక సహిత నవచండీ హవనం నిర్వహించనున్నట్లు వైదిక అర్చక పురోహిత బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వుప్పాల సంతోష్ శర్మ తెలిపారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు రాధాకృష్ణ శాస్త్రి, శ్రీకాంత్ దూబే, అరుణ్ శర్మ, ఆది నారాయణ శర్మ, రఘు జోషి, సంజయ్ దేష్పాండె పాల్గొన్నారు.

నేడు జిల్లాకు డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడి రాక

కై లాస్‌నగర్: ధర్మ సమాజ్ పార్టీ అధినేత డా.విశారదన్ మహరాజ్ సోమవారం జిల్లా కేంద్రానికి రానున్నట్లు జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేశ్ తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల స్వరాజ్య స్థాపన కోసం పది వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి తొలిసారిగా జిల్లాకు వస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రచార కమిటీ సభ్యులు శ్రీనివాస్, పవన్, నవీన్, మంజుషా, శ్రీవాణి పాల్గొన్నారు.

నేడు స్విమ్మింగ్ పూల్ పునఃప్రారంభం

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో స్విమ్మింగ్ పూల్ సోమవారం పునఃప్రారంభమవుతుందని స్విమ్మింగ్ కోచ్ కొమ్ము కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పనులు పూర్తయిన సందర్భంగా నేటి నుంచి శిక్షణ కొనసాగుతుందన్నారు.

భగీరథతో నీటి కష్టాలు దూరం

- ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బాపురావు

గుడిహత్నూర్: మిషన్ భగీరథతో గ్రామాల్లో నీటికష్టాలు దూరమయ్యాయని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన తెలంగాణ మంచినీళ్ల పండుగ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాక ముందు వేసవిలో నీటికష్టాలు ఎదురయ్యేవి, ఎక్కడ చూసినా.. మహిళలు బిందెలతో రాస్తారోకోలు, నిరసనలు తెలిపేవారు. సొంత రాష్ట్రం సాధించుకున్నాక ఇంటింటికీ భగీరథ నీటిని అందిస్తున్నామన్నారు. అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. అన్నిరంగాల్లో రాష్ట్రం గణనీయంగా అభివృద్ధి సాధించిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ సునీత, ఎస్ఈ డి.వెంకటేశ్వర్లు, ఈఈలు ఎ.చంద్రమోహన్, పి.గోపిచంద్, డీఈఈ ఎం.దేవయ్య, ఏఈ ఎం.ఆదిత్య, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో సునీత, ఎంపీవో లింగయ్య, ఏపీఎం భగవాండ్లు, కరాడ్ బ్రహ్మానంద్, గజానంద్, జమీర్, జాదవ్ రమేశ్, మాధవ్ కేంద్రే, కొల్లూరి వినోద్ పాల్గొన్నారు.

ప్రజలకు తాగునీరు అందించడమే లక్ష్యం

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న



మహిళలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రామన్న

బేల: ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం మంచినీళ్ల పండుగ నిర్వహించారు. ఇందులో భాగంగా కార్యాలయం వద్ద భగీరథ నల్లాను ప్రారంభించారు. భగీరథ నీళ్ల సద్వినియోగదారులను ఘనంగా సన్మానించారు. సీఎం కేసీఆర్ వేల కోట్లు ఖర్చుచేసి, భగీరథ పథకం ద్వారా ఇంటింటా తాగునీరు అందించారని గుర్తుచేశారు. పలు కాలనీల్లో భగీరథ నీరు రావడం లేదని తన దృష్టికి వచ్చిందని, పది రోజుల్లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించామన్నారు. కార్యక్రమంలో భగీరథ్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఇంద్రశేఖర్, తాక్రే గంభీర్, జక్కుల మధుకర్, సతీశ్‌పవార్, తన్వీర్‌ఖాన్, ప్రమోద్‌రెడ్డి, బండి సుదర్శన్, గోడం సునీల్ పాల్గొన్నారు.

నీటి దినోత్సవం రోజు నిరసనలు



బోథ్: రోడ్డుపై ధర్నా చేస్తున్న సాకెర గ్రామస్తులు

- తాగునీరు రావడం లేదని సర్పంచ్, గ్రామస్తుల ధర్నా

బోథ్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నీటి దినోత్సవాన్ని నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నామని అధికారులు, ప్రజాప్రతినిధులు గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ బోథ్ మండలంలోని సాకెర గ్రామానికి మాత్రం నీరు రావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా... పట్టించుకోవడం లేదని సర్పంచ్ మీరాబాయి ఆరోపించారు. ఆదివారం నీటి దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ మీరాబాయి, గ్రామస్తులు అంతర్‌రాష్ట్ర రహదారిపై బైఠాయించి, నిరసన తెలిపారు. నీళ్లు రాకున్నా.. నీటి దినోత్సవాలు ఎందుకని ప్రశ్నించారు. వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పార్డి(కె)లో నిరసన..

జైనథ్: మండలంలోని పార్డి(కె) గ్రామంలో ఆదివారం నిర్వహించిన మంచినీళ్ల పండుగ కార్యక్రమంలో కొంత మంది మహిళలు నిరసన తెలిపారు. సర్పంచ్ హస్టక్ ఉజ్వల సుభాష్, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో భగీరథ ట్యాంకు ఎదుట ముగ్గులు వేసి, మంచినీళ్ల పండుగ నిర్వహించగా.. నీటి సమస్యను పరిష్కరించాలని కొంత మంది మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ట్యాంక్ నిర్మించి ఏళ్లు గడుస్తున్నా.. తాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



జైనథ్: ఖాళీ బిందెలతో ఆందోళన చేస్తున్న మహిళలు

బాధిత కుటుంబానికి అండగా ఉంటా



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న అనిల్ జాదవ్

బోథ్: మండలంలోని గుర్రాలతండా గ్రామంలో గంగోత్రి కుటుంబాన్ని నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్ జాదవ్ ఆదివారం పరామర్శించారు. ఈనెల 3న గంగోత్రి కుటుంబ దీనగాధను 'ఇంటికి పెద్దదిక్కు.. ఆ చిన్నారి' అనే శీర్షికన సాక్షిలో వచ్చిన కథనం చూసి చలించానని పేర్కొన్నారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మాల్హారిసింగ్‌ను పరామర్శించారు. కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. అనంతరం సర్పంచ్ చౌహాన్ సక్కారాం అనారోగ్యంతో ఉండడంతో ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో సుధీర్‌రెడ్డి, మృణాల్‌సింగ్, రవీందర్ సింగ్, శ్రీరాం, ప్రశాంత్ పాల్గొన్నారు.

స్పందించిన లీడ్స్ స్వచ్ఛంద సభ్యులు

సాక్షి కథనానికి లీడ్స్ స్వచ్ఛంద సభ్యులు స్పందించారు. ఆదివారం గంగోత్రి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి సద్దాం, వాజీద్, గ్రామస్తులు సోలంకి శ్రీకాంత్, వినోద్ పాల్గొన్నారు.

భీమన్నకు ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న ప్రధాన్ పురోహితులు

బేల: మండలంలోని సిర్సన్న గ్రామ శివారులోని ఆదివాసీల ఆరాధ్య దైవమైన భీమన్న దేవుడికి ఆదివారం ప్రధాన్ పురోహిత్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయబద్ధంగా డోల్ వాయిద్యాలతో శోభాయాత్ర చేపట్టారు. వర్షాలు బాగా కురవాలని, సుఖసంతోషాలతో ఉండాలని పూజలు చేశారు. అనంతరం నైవేద్యాలు సమర్పించారు.

ఆర్థిక సాయం

బోథ్: మండలంలోని కరత్వాడ వీఆర్‌ఏగా విధులు నిర్వహించే అశోక్ ఇటీవల వడదెబ్బతో మృతి చెందాడు. కాగా తోటి వీఆర్‌ఏలు ఆకుటుంబానికి రూ. 14 వేలను ఆదివారం కరత్వాడలో ఆయన నివాసంలో అందజేశారు. తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీఆర్‌ఏలు పాల్గొన్నారు.